# ప్రశాంతంగా పండుగలు

## సిబ్బందికి అభినందనలు తెలిపిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ): అందరినీ సమన్వయం చేసుకుంటూ వినాయక నిమజ్జనంతో పాటు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసిన సిబ్బంది అవిశ్రాంత కృషిని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా, మండపాల నిర్వాహకులు, ప్రజలు, భక్తులు, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ వేడుకలను దిగ్విజయం చేశారని ప్రశంసించారు. సీసీ టీవీల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకున్నామన్నారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకొనే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాట్లతో అన్ని రకాల చర్యలు తీసుకోవడం వల్లే సామరస్య వాతావరణంలో పండుగలు ప్రశాంతంగా జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు.

**బహిరంగ ప్రకటన (ఫారం-సి)**

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటార్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019 లోని రూల్ 9(1) క్రింద)

శ్రీమతి వీరమాచినేని శైలజ యొక్క క్రెడిటార్స్‌కు గమనిక
(SV SVS ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్)

1. శ్రీమతి వీరమాచినేని శైలజ భర్త శ్రీ వీరమాచినేని రామ మోహన రావు, నివాసం ఫ్లాట్ నెం.201, ఇసోలా రెసిడెన్సీ, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500038 వారిపై దివాలా ప్రక్రియ ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ 10.09.2024న ఆదేశించినదని తెలియజేయడమైనది. (ఆర్డర్ 18.09.2024న స్వీకరించబడినది)
2. శ్రీమతి వీరమాచినేని శైలజ యొక్క క్రెడిటార్లు ప్లాట్ నెం.1, SLV భవన్, ఇం.నెం.1-2-597/1/4&5, బరాఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్-500029 వద్ద మురళి మోహన్ చెవుటూరి, బ్యాంక్రప్టసి ట్రస్టీ వారికి 11.10.2024న లేదా ఆలోగా రుజువుతో వారి క్లెయింలను దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.
3. సదరు క్రెడిటార్లు వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ లేదా స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా దాఖలు చేయవచ్చును.

తేది: 20.09.2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- మురళి మోహన్ చెవుటూరి, బ్యాంక్రప్టసి ట్రస్టీ,
ఇమెయిల్: mohan.chevuturi@gmail.com
మొబైల్: 8978844588 Regd No.నెం.IBBI/IPA-003/00307/2020-2021/13464

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయింలు దాఖలు చేసినచో ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసి కోడ్, 2016 మరియు ఏవేని ఇతర వర్తించు చట్టాలలోని నిబంధనలకు అనుగుణంగా జరిమానా లేదా జైలు శిక్ష విధించబడును.

**బహిరంగ ప్రకటన (ఫారం-సి)**

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటార్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019 లోని రూల్ 9(1) క్రింద)

శ్రీ వీరమాచినేని రామ మోహన రావు యొక్క క్రెడిటార్స్‌కు గమనిక
(SV SVS ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్)

1. శ్రీ వీరమాచినేని రామ మోహన రావు తండ్రి శ్రీ సీతారామయ్య, నివాసం ఫ్లాట్ నెం.201, ఇసోలా రెసిడెన్సీ, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500038 వారిపై దివాలా ప్రక్రియ ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ 10-09-2024న ఆదేశించినదని తెలియజేయడమైనది. (ఆర్డర్ 18-09-2024న స్వీకరించబడినది)
2. శ్రీ వీరమాచినేని రామ మోహన రావు యొక్క క్రెడిటార్లు ప్లాట్ నెం.1, SLV భవన్, ఇం.నెం.1-2-597/1/4&5, బరాఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్-500029 వద్ద మురళి మోహన్ చెవుటూరి, బ్యాంక్రప్టసి ట్రస్టీ వారికి 11-10-2024న లేదా ఆలోగా రుజువుతో వారి క్లెయింలను దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.
3. సదరు క్రెడిటార్లు వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ లేదా స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా దాఖలు చేయవచ్చును.

తేది: 20-09-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- మురళి మోహన్ చెవుటూరి, బ్యాంక్రప్టసి ట్రస్టీ,
ఇమెయిల్: mohan.chevuturi@gmail.com
మొబైల్: 8978844588
Regd.No. IBBI/IPA-003/00307/2020-2021/13464

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయింలు దాఖలు చేసినచో ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసి కోడ్, 2016 మరియు ఏవేని ఇతర వర్తించు చట్టాలలోని నిబంధనలకు అనుగుణంగా జరిమానా లేదా జైలు శిక్ష విధించబడును.

**PUBLIC NOTICE**

My client propose to purchase ALL THAT immovable property being All that part and parcel of 156.0125 Sq. Yds of undivided share of land being 1/4th share in the residential Plot No. 34(Part) admeasuring an extent of 624.05 Sq. Yards which is out of 1317.39 Sq. Yds located and part of western side of Plot No. 34 in HUDA Enclave T.S No. 2(P) and 3(P), Block-D , Ward No.9, and T.S No. 1(P) , Block No. F, Ward No.9 of Shaikpet Village, Golconda Mandal, Hyderabad District, Jubilee hills (covered in GHMC (MCH), Ward No. 8, Block-2) under the Sub Registration-Banjara Hills, Hyderabad together with residential unit entire 1st Floor, admeasuring 2,961.25 Sq. Feet and dedicated two parking lots in Stilt floor along with common ownership rights, title and interest in all common amenities, facilities, driveways and pathways, etc, bearing municipal/GHMC **Door No. Flat No. 101-W, No. 8-2-293/ 82/ HE/ 34/WEST BLOCK/101 HUDA Enclave, Jubilee Hills, Hyderabad** having Property Tax Identification (PTIN): 1100887150 and bounded by; North : Part of Plot No. 34 South : Plot No. 33 East : Part of Plot No. 34 West : 18' wide Road Any person/s having right, title and interest or objection to the proposed sale shall file documentary proof to the undersigned with regard to the nature within 15 days from the date of publication of this notice. If no objections are received within the stipulated time my client shall go ahead with the conclusion of the transaction by execution and registration of a proper conveyance deed. No objections are valid after such execution and registration of conveyance deed.

**K.Rama Linga Reddy,** Advocate
D.No. 2-2-1105/39, Tilak Nagar Colony, Hyderabad Phone: 040-27564523, Mobile: 9849546650
Place: Hyderabad, Dated: 18.09.2024

సీపీ సీవీ ఆనంద్‌ను సన్మానిస్తున్న మత పెద్దలు .. చార్మినార్ నుంచి వెళ్తున్న మిలాద్ ఉన్ నబీ భారీ ర్యాలీ

# శాంతి మార్గాన్ని అనుసరించాలి

### రోజూ ప్రార్థనలు చేసి జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించాలి

### మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో మత పెద్దలు

చార్మినార్, సెప్టెంబర్ 19: అల్లా చూపిన శాంతి మార్గాన్ని అనుసరిస్తూ జీవిత పరమార్థాన్ని గ్రహించాలని మత పెద్దలు పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకుని జంగమ్మెట్ ప్రాంతంలోని ఖాద్రీ ఛమాన్ నుంచి ముస్లిం యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇంజన్ బౌలి, సయ్యద్ అలీ ఛబుత్రా, శాలిబండ, చార్మినార్, హుస్సేనీ ఆలం, మొఘల్‌పుర ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహిస్తూ.. మొఘల్‌పుర ప్రాంతంలోని వాల్టా హోటల్ వద్ద ముగించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి స్వాగతం పలుకుతూ.. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేశారు. ఈ వేదికల పైనుంచి మత పెద్దలు.. మహ్మద్ ప్రవక్త అందించిన విలువైన సందేశాలను యువతకు తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రసంగిస్తూ.. నేటి యువత జీవిత పరమార్థాలను తెలుసుకునే ప్రయత్నాలకు విరామం ప్రకటించారన్నారు. ఫలితంగా దైవ కృపకు దూరంగా వెళ్తూ మత విశ్వాసాలను పట్టించుకోవడం లేదన్నారు. ఆధునీకత పేరుతో వింత పోకడలకు పోతున్నారని తెలిపారు. అల్లాకు ఇష్టమైన విధంగా రోజుకు పలుమార్లు ప్రార్థనలు నిర్వహిస్తూ జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించాలని తెలిపారు.

#### సాంప్రదాయాన్ని పాటిస్తూ..

మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకుని పాతనగరం వ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీల్లో ముస్లిం యువకులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి.. ద్విచక్ర వాహనాలకు జెండాలను కట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. దైవ భక్తిని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు పాతనగర వ్యాప్తంగా నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీల్లో పలు ప్రాంతాల్లో ముస్లిం యువకులు చంద్రాకార ఆకు పచ్చ (మత జెండా) జెండాలతో పాటు పాలస్తీనా జెండాలను ప్రదర్శించారు. బుధవారం అర్ధరాత్రి శాలిబండ రాజేశ్ మెడికల్ హాల్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సుపైకి ఎక్కిన పలువురు యువకులు జెండాలను ప్రదర్శిస్తూ.. తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అదే సమయంలో క్రాస్ రోడ్డులో, గురువారం సైతం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయ సమీపంలోనూ పాలస్తీనా జెండాను ర్యాలీలో ప్రదర్శిస్తూ పలువురు యువకులు ఉత్సాహాన్ని చూపించారు.

#### భారీ బందోబస్తు ..

మిలాద్ ఉన్ నబీ ర్యాలీని పురస్కరించుకుని పోలీస్ అధికారులు భారీ ఎత్తున భద్రతా చర్యలు చేపట్టారు. ర్యాలీ కొనసాగిన మార్గాల్లోని సున్నిత ప్రాంతాలతో పాటు ఇతర వర్గాలకు చెందిన దేవాలయాల వద్ద ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీస్ అధికారులు ఆర్ఏఎఫ్ సాయుధ బలగాలను మోహరించి బందోబస్తును ఏర్పాటు చేశారు. ర్యాలీలోని ప్రతి అంశాన్ని నగర సీపీ సీవీ ఆనంద్‌తో పాటు దక్షిణ మండల డీసీపీ స్నేహా మెహ్రా చార్మినార్ పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై నుంచి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు సీపీ సీవీ ఆనంద్‌ను శాలువాలతో సన్మానించారు. బందోబస్తులో డీసీపీ స్నేహా మెహ్రాతో పాటు అదనపు డీసీపీ షేక్ జహంగీర్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర క్షేత్రస్థాయిలో ర్యాలీని పర్యవేక్షిస్తూ ప్రశాంతంగా కొనసాగడానికి చర్యలు తీసుకున్నారు.

అభినందనలు

రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కొండా విజయ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి 'తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ కవుల పాత్ర' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించాడు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో విజయ్‌కుమార్‌ను గురువారం కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు.

- సిటీబ్యూరో

## కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నీకి రాజశేఖర్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఆస్ట్రేలియా వేదికగా ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో భారత కోచ్‌గా రాజశేఖర్ వ్యవహరించనున్నాడు. ప్రస్తుతం భారత క్రీడా ప్రాధికార సంస్థ(సాయ్)లో సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాజశేఖర్.. జాతీయ జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## రైల్వే టీటీఐపై దాడి

అడ్డగుట్ట, సెప్టెంబర్ 19: పాత గొడవలను మనసులో పెట్టుకొని ఒంటరిగా వెళ్తున్న రైల్వే టీటీఐపై ఓ రైల్వే ఉద్యోగి మరో ఇద్దరితో కలిసి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. మహేంద్రహిల్స్‌లోని అన్నపూర్ణ సొసైటీకి చెందిన రమేశ్‌బాబు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల సికింద్రాబాద్ నుంచి కాజీపేటకు వెళ్తున్న ఒక ఎక్స్‌ప్రెస్ రైలులో టీటీఐ రమేశ్ డ్యూటీ చేశాడు. ఈ క్రమంలో రైల్వే ఉద్యోగి నరేశ్‌తో పాటు మరో ఇద్దరు ఆ రైలులోని ఏసీ బోగీలో కూర్చున్నారు. అదే సమయంలో అక్కడికి వెళ్లిన టీటీఐ రమేశ్.. ఆ ముగ్గురిని టికెట్ అడిగాడు. వారు మేము రైల్వే ఉద్యోగులం.. అంటూ ఐడీ కార్డులను చూపించారు. ఉద్యోగులు ఏసీ బోగీల్లో కూర్చోవద్దని, స్లీపర్ క్లాస్‌లోకి వెళ్లి కూర్చోవాలని సూచించాడు. ఈ క్రమంలో మాటామాటా పెరిగి.. వీరి మధ్య గొడవకు దారితీసింది. ఇది మనసులో పెట్టుకున్న నరేశ్ మరో ఇద్దరితో కలిసి బుధవారం ఉదయం 6 గంటల సమయంలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తున్న టీటీఐ రమేశ్ బాబును ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీలోని సీఎస్ఐ ఇనిస్టిట్యూట్ వద్ద అడ్డగించి, సెంట్రింగ్ కర్రతో దాడి చేసి పారిపోయారు. బాధితుడు వెంటనే స్థానిక తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం అతడిని మెట్టుగూడలోని రైల్వే ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో కుట్లు వేసినట్లు తెలిపారు.

## అందమైన అమ్మాయిలా.. డేటింగ్ సైట్‌లో ప్రొఫైల్

### అమెరికాలో ఉన్న హైదరాబాద్ వాసిని బ్లాక్‌మెయిల్

### బెంగళూరులో నిందితుడి అరెస్ట్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ): అందమైన అమ్మాయి ప్రొఫైల్ ఫొటోతో డేటింగ్ యాప్‌లో పరిచయమై.. అమెరికాలో ఉంటున్న హైదరాబాద్ వాసిని బ్లాక్ మెయిల్ చేస్తున్న సెక్సాటార్షన్ సైబర్ ఛీటర్‌ను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ దారకవిత కథనం ప్రకారం.. ప్రొడక్ట్ డిజైనర్‌గా పనిచేసిన బెంగళూరుకు చెందిన రిథ్ బేడీ తన ఉద్యోగం పోయిన తరువాత ఆన్‌లైన్ మోసాలకు తెరలేపాడు. మోసంతో వచ్చిన సొమ్ముతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు. బెంగళూరులోని ఆషీమ విల్లాలో ఒక్కడే నెలకు రూ. 75 వేల అద్దె చెల్లిస్తూ నివాసముంటున్నాడు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉంటున్నాడు. అతడికి డేటింగ్ సైట్‌లో అందమైన అమ్మాయిలా రిథ్ బేడీ పరిచయమయ్యాడు. ఆ తరువాత అమెరికాలో ఉన్న ఆ యువకుడి వ్యక్తిగత సమాచారం తీసుకొని.. బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలోనే బాధితుడు హైదరాబాద్‌లో ఉన్న తన బ్యాంకు ఖాతాల నుంచి 1721 డాలర్లు నిందితుడికి పంపించాడు. అయినా.. బ్లాక్ మెయిల్ చేస్తుండటంతో నగరంలో ఉంటున్న తన తండ్రికి ఈ విషయం చెప్పాడు. యువకుడి తండ్రి సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ నేతృత్వంలో ఎస్సై వెంకటాద్రి బృందం దర్యాప్తు చేపట్టి, నిందితుడిని బెంగళూరులో అరెస్ట్ చేసి నగరానికి తరలించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విషాదం

### ఇద్దరు ప్రయాణికులు మృతి.. ఆలస్యంగా వెలుగులోకి..

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 19: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇద్దరు ప్రయాణికులు అస్వస్థతకు గురై ఎయిర్ పోర్టులోనే కూప్పకూలిపోయారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జీఎంఆర్ ప్రతినిధుల కథనం ప్రకారం.. ఈనెల 16 తేదీన గోవా ఎయిర్‌పోర్టు నుంచి ఇండిగో విమానంలో ప్రయాణికుడు నితిన్ షా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అతడు విమానంలోనే అస్వస్థతకు గురైనట్లు సమాచారం ఇవ్వడంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉన్న ఎయిర్‌లైన్స్, జీఎంఆర్ అధికారులు వెంటనే స్పందించారు. ఆ ప్రయాణికుడిని ఎయిర్‌పోర్టులో ఉన్న అపోలో దవాఖానకు తరలించారు. అక్కడ సీపీఆర్ చేసి అతడిని కాపాడే ప్రయత్నం చేసినా.. చివరకు అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు.

#### మరో ఘటనలో..

ఈ నెల 17న జెడ్డా నుంచి సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన షేక్ సకీనా అనే ప్రయాణికురాలు అక్కడి నుంచే అనారోగ్యంతోనే వచ్చింది. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న తర్వాత ఆమె ఆరోగ్యం మరింత క్షీణించింది. వెంటనే స్పందించిన జీఎంఆర్ అధికారులు.. ఆమెను అపోలో దవాఖానకు తరలించారు. అనారోగ్యంతో ఉన్న ఆమె మృతి చెందినట్లు వైద్యులు ఆమె కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబ సభ్యులు ఆమె మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మృతి చెందిన ఇద్దరు ప్రయాణికులు మొదటి నుంచి అనారోగ్యంతోనే ఉన్నట్లు ఎయిర్‌పోర్టు ప్రతినిధులు తెలిపారు.

#### ఆ వార్తల్లో నిజం లేదు..

గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇద్దరు ప్రయాణికులు కూప్పకూలి.. మృతి చెందినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. శంషాబాద్ ఆర్‌జీఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజును వివరణ కోరగా.. రెండు రోజుల కిందట ఒకరు మృతి చెందినట్లు సమాచారం ఉన్నదన్నారు. కానీ, ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని తెలిపారు.

## కూలీల మధ్య ఘర్షణ: ఒకరి హత్య

మెహిదీపట్నం, సెప్టెంబర్ 19: ఇద్దరు కూలీల మధ్య తలెత్తిన ఘర్షణ ఒకరి మృతికి దారితీసింది. ఈ ఘటన హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ కథనం ప్రకారం.. విజయ్‌నగర్ కాలనీలోని ఎ-1 టెంట్ హౌస్ సమీపంలో రాహుల్ (40), దిగేశ్వర్ (40) బుధవారం సాయంత్రం గొడవ పడ్డారు. ఈ గొడవను గమనించిన టెంట్‌హౌస్ యజమాని వీరిద్దరినీ సముదాయించి, అక్కడి నుంచి పంపించివేశాడు. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రాహుల్ టెంట్ హౌస్ సమీపంలో నిద్రిస్తున్న దిగేశ్వర్ తలపై బండరాళ్లతో మోది హత్య చేసి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దిగేశ్వర్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. గురువారం సాయంత్రం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు అప్పగించారు. రాహుల్ పరారీలో ఉన్నాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## కండ్లల్లో కారం చల్లి.. గోల్నాకలో చైన్‌స్నాచింగ్

గోల్నాక, సెప్టెంబర్ 19: ఇంటి ముందు తన పిల్లలతో ఆడుకుంటున్న ఓ మహిళ కండ్లల్లో కారం చల్లిన దుండగుడు.. ఆమె మెడలోంచి పుస్తెల తాడు లాక్కెళ్లాడు. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ కథనం ప్రకారం.. గోల్నాక రామాలయం వీధికి చెందిన ఎం.పుష్పలత గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి ముందు తన బిడ్డతో కలిసి ఆడుకుంటున్నది. ఇంతలోనే బైక్‌పై వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి.. పుష్పలత కండ్లల్లో కారం చల్లాడు. ఆమె తేరుకునే లోపే మెడలోఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## వేగం.. యువకుడి ప్రాణం తీసింది

బొల్లారం, సెప్టెంబర్ 19: ద్విచక్ర వాహనంపై మితిమీరిన వేగంతో వచ్చిన ఓ యువకుడు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఆంథోనమ్మ కథనం ప్రకారం.. అల్వాల్ వెంకటాపురానికి చెందిన నాగరాజు (21) ప్రైవేటు ఉద్యోగి. బుధవారం రాత్రి స్నేహితుడు శివతో కలిసి ద్విచక్ర వాహనంపై సికింద్రాబాద్ నుంచి వస్తున్నాడు. తిరుమలగిరి ఫుట్‌బాల్ మైదానం ఎదురుగా ఉన్న విద్యుత్ పోల్‌కు వేగంగా ఢీకొన్నాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. శివకు రెండు కాళ్లు విరిగిపోయాయి. నాగరాజు మృతదేహాన్ని పోలీసులు గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని ఎస్ఐ తెలిపారు.

## కత్తులతో పొడిచి.. యాప్రాల్‌లో యువకుడి దారుణ హత్య

జవహర్‌నగర్, సెప్టెంబర్ 19: యాప్రాల్‌లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యాప్రాల్‌లోని ఇందిరానగర్ శ్మశాన వాటికలో జోసఫ్ బెనర్జీ(35)ని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. అతడికి వివాహం కాలేదు. కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. బెనర్జీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పాత కక్షల కారణంగానే కారణంగానే ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెబుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి

వెంగళరావునగర్, సెప్టెంబర్ 19: ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ బస్తీలో రోడ్డుపై పండుగ సందర్భంగా ఓ వర్గానికి చెందిన 10 మంది న్యూసెన్స్ చేస్తున్నారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్సార్ నగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు తన ఫోన్‌లో వారిని వీడియో తీశాడు. దీంతో రెచ్చిపోయిన ఇద్దరు వ్యక్తులు కానిస్టేబుల్ శ్రీనివాస రావు పట్ల దుర్భాషలాడుతూ జెండా కర్రలతో దాడికి పాల్పడ్డారు. బాధితుడైన పోలీస్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

**కేరళ ఆయుర్వేద పంచకర్మ**

★ శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

**PACKERS & MOVERS**

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

**GOLD FINANCE**

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

**BUSINESS OFFER**

★ మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

**CHITS**

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

**MACHINERY FOR SALE**

★ Announcement: The following Machinery will be Auctioned on 20/09/2024 between 1.00 PM-3.00 PM. 1) 3 Station Forming Machine, 2) Hydro Phenumatic Punching Machine, 3) 2TR Water Cooler, 4) 25HP Air Compressor. Interested Contact: M/S Bomax Enterprises Pvt. Ltd., Cell No: 9177779276. NT-1304

**TOURS & TRAVELS**

★ మహాద